WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, నవంబర్ 9, 2024 | సంపుటి - 21 | సంచిక 51 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బంధాల అడవుల్లో మావోల డంప్



2

- మూడు తుపాకులు.. 165 లైవ్ రౌండ్స్ స్వాధీనం
- అజ్ఞాతంలోని మావోయిస్టులు
- స్వచ్ఛందంగా లొంగిపోవాలి
- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

**ములుగు ప్రతినిధి (నినాదం):** ములుగు జిల్లాలో మావోయిస్టుల ఆయుధాల డంప్ లభ్యం కావడం జిల్లాలో కలకలం రేపుతోంది. ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలోని బంధాల రిజర్వు ఫారెస్ట్‌లో ఆయుధాల డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



## మల్టీ సేవకులు భారమైన బతుకులు

### దీన స్థితిలో పంచాయతీ కార్మికులు

### ప్రభుత్వం మారినా మారని దుస్థితి

- రాష్ట్ర వ్యాప్తంగా 50వేలకు పైనే..
- కరువైన ఉద్యోగ భద్రత
- మూడు నెలలుగా అందని కనీస వేతనాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):** తెలంగాణ ప్రభుత్వంలోని గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ వర్కర్లుగా నియమించిన కార్మికుల దుస్థితి అధ్వాన్నంగా మారింది. పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, చెత్త సేకరణ, డంపింగ్‌లాంటి విధుల నిర్వహణకు గత ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్లను నియమించింది. అయితే గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించలేదు. గత పది మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కార్మికుల్లో కొత్త ఆశలు చిగురించాయి. కానీ ఆ ఆశలు నిరాశే అయ్యాయి. వేతనాల చెల్లింపుల్లో జాప్యం, ఉద్యోగ భద్రత కల్పించక పోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మూడు నెలల వేతనాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. కనీస వేతనాలు చెల్లింపు, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పలు డిమాండ్‌లను నెరవేర్చాలంటూ పలు చోట్ల నిరసనలు కూడా చేపట్టారు.



2లో..

రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాలు 540 మండలాల్లోని 12,769 గ్రామ పంచాయతీల్లో సుమారు 50వేలకు పైగా మల్టీపర్పస్ వర్కర్లు పని చేస్తున్నారు. వీరిలో పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్ వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్నారు. అయితే ఒక్కో కార్మికునికి అన్ని విభాగాల్లో పని చేసేలా చూస్తున్నారు. దీంతో పనిభారం పడుతున్నట్లు కార్మికులు చెబుతున్నారు. వీరిని గత ప్రభుత్వంలో వేతనాలు చెల్లింపులు జరిగినా ఉద్యోగ భద్రత మాత్రం కల్పించలేదు.

**మల్టీపర్పస్ విధానంతో పని భారం...**

గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టింది. గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల కేటగిరీలన్నిటినీ

## టిటిడి తరహాలో యాదగిరి గుట్ట బోర్డు

# యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ | స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్

**యాదగిరిగుట్ట,నవంబర్8(నినాదం):** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరి గుట్టగా వ్యవహారం లోకి తీసుకు రావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు.

2





## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు సీఎం శ్రీకారం

- సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు
- సిఎం వెంట నడిచిన మంత్రులు

2

**యాదాద్రి భువనగిరి, నినాదం:** మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీఎం వెంట ఉన్నారు.

## సీఎం స్థాయిని దిగజారుస్తున్న రేవంత్

- నన్ను అరెస్టు చేయాలని శతవిధాలుగా ప్రయత్నాలు
- మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం శైలి
- మాజీ మంత్రి కేటీఆర్

2



## కెటిఆర్‌కు మతి భ్రమించింది

### ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు

### మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి



2

**ఖమ్మం, (నినాదం):** పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## రోగులకు అందుబాటులో ఆర్ఎంపీలు

- అన్నివేళలా వైద్యం
- ప్రభుత్వ వైద్యం కంటే

### ఆర్ఎంపీల వైద్యమే మేలంటున్న పేదలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):** ఇరవై నాలుగు గంటలు రోగులకు అందుబాటుగా ఉండి డబ్బులు (ఫీజు) ఇచ్చినా ఇవ్వకపోయినా పట్టించుకోకుండా ప్రాణాలు కాపాడడమే ప్రథమ కర్తవమనే లక్ష్యంతో రేయింబవళ్ళు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలే తమ దేవుళ్ళని పేద వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కొత్తగా వచ్చిన క్వాలిఫైడ్ డాక్టర్స్, శిక్షణ పొందిన సిబ్బంది కంటె అనుభవజ్ఞులైన ఆర్ఎంపీల వైద్యమే ఎంతో బెటర్ అనే అభిప్రాయం భద్రాద్రి ఏజెన్సీవాసుల్లో వ్యక్తమౌతోంది.

5

## బిసి కులగణన నేటినుంచి ఇంటింటి సర్వే

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంప్లాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

### కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్



**హైదరాబాద్, నినాదం:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడారు.

2లో..

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ 11కు వాయిదా

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరపున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.



2

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

### మహా ప్రచారంలో ప్రధాని మోడీ

**నాసిక్, నినాదం:** కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు.



2

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

### జార్ఖండ్ ప్రచారంలో రాహుల్ తీవ్ర విమర్శలు

**సిమ్లా, నినాదం:** కేంద్రంలోని బీజపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు.



## గురుకులాల్లో పరిస్థితి మరీ అధ్వానం

### ప్రభుత్వ పాలన తీరు మారడం లేదు

### మాజీ మంత్రి హరీశ్‌రావు

గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, ప్రభుత్వ తీరు మారడం లేదని.. గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని అన్నారు.



## నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

- ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు
- కంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేవని

2

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో సైబర్ క్రైమ్‌ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్‌ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది.





## బంధాల అడవుల్లో మావోల డంప్

శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ వివరాలు వెల్లడించారు. అటవీ ప్రాంతంలోని వోడ్డుగూడెం గ్రామ సమీపంలో వెట్టే వాగు వద్ద సీపీఐ మావోయిస్టు ఆయుధాల డంప్ ఉందన్న సమాచారం మేరకు ములుగు జిల్లా పోలీసులు, బీడీ టీం బృందాలు అనుమాన స్పద ప్రాంతానికి వెళ్లి సోదాలు చేయగా మావోయిస్టులు దాచిపెట్టిన ఆయుధాల డంప్‌ను గుర్తించారు. ఈ డంప్‌లో మూడు తుపాకులతో పాటు 165లైవ్ రౌండ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగి పోవాలని వారికి ప్రభుత్వపరంగా పునరావాసం కల్పిస్తామని తెలిపారు.

## సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నినాదం:**

సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

## కెటిఆర్‌కు మతి భ్రమించింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్ట మని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బడ్జెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కోనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రెడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తు న్నారని అన్నారు. '' కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి'' అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## గురుకులాల్లో పరిస్థితి మరీ అధ్వానం

హైదరాబాద్:

గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, ప్రభుత్వ తీరు మారడం లేదని.. గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఇప్పటికీ అదే నిర్లక్ష్యం, అదే అలసత్వం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల మంచిర్యాల గిరిజన గురుకులంలో 12 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలైన ఘటన గడిచి 24 గంటలు కూడా కాకముందే, మరోసారి వాంతులు, కడుపునొప్పితో విద్యార్థులు ఆసుపత్రికి చేరుకున్న పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు సరైన వైద్యం అందించలేని దుర్మార్గ దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకో వడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాడి తప్పిన పాలనకు వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. నిర్మల్, వాంకిడి, మంచిర్యాల గురుకులాల్లో ఇప్పటి వరకు మొత్తం 94 మంది ఆసుపత్రుల పాలవ్వగా, ఇంద్రవెల్లి, నిర్మల్ గురుకులాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జ్వరంతో ప్రాణాలు కోల్పో యారని చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థుల పరిస్థితి ఇంకా అలాగే ఉందని.. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు. మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనేది ఏండ్ల నుంచి వస్తున్న కాంగ్రెస్ పాలన మార్క్ అయితే, ఇప్పుడు నేను పోను బిడ్డో గురుకుల పాఠశాలకు అనేది కాంగ్రెస్ సర్కారు నయా మార్క్ గా మారిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పతనమవుతున్న గురుకులాలపై సమీక్ష నిర్వహించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే



**మొదటిపేజీ తరువాయి**

టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధి విధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్ష ణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపు రానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాల న్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండిరగ్‌లో ఉన్న భూసే కరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండిరగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశిం చారు. పెండిరగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుం దని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండిరగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసర మైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదే శించారు. ఆలయానికి సంబంధించి పెండిరగ్ పనులు పూర్తి చేయా ల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండిరగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగి రిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు సీఎం శ్రీకారం

వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మా రెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనార సింహుడిని దర్శించు కుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీ కరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకో వడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళ నలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరు కుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి యజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది




ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమ ర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్త రప్రదేశ్, బిహార్, రa◌ార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుప డ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనో భావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయ డానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార్ఖండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడిరచనున్నారు.

## నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువ కుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది. అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. సిరిసిల్లకు చెందిన యువకుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూపీకి చెందిన సదకత్ ఖాన్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా బారిన సుమారు 500 నుండి 600 మంది చిక్కుకున్నట్లు సమాచారం.

## బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

### తక్షణ చర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచాలి

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ హిందువుల పరిస్థితులపై ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నా యన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు.

# మల్టీ సేవకులు భారమైన బతుకులు




**మొదటిపేజీ తరువాయి**

రద్దు చేసి ఒక కార్మికుడు అన్ని విభాగాల్లో పని చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. కారోబార్ స్థాయి నుంచి మొదలు స్వీపర్ల వరకు అన్ని విభాగాల్లో పనులు చేయాల్సి ఉంటుంది. అయితే అధికారులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో మల్టీపర్పస్ వర్కర్‌లపై పని భారం పడుతోంది. నైపుణ్యతతో కూడిన ట్రాక్టర్ డ్రైవర్లు లేకపోవ డంతో అనేక మంది గ్రామపంచాయతీ సిబ్బం దితోనే ట్రాక్టర్లు నడిపించడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలా మల్టీపర్పస్ వర్కర్‌లపై పనిబారం వేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**వేతనాల కోసం ఎదురు చూపులు..**

రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. పలు మండలాల్లో ఆరు నెలల వేతనాలు కూడా ఇవ్వలేదు. అంతే కాకుండా అనేక పంచాయతీల్లో నిధుల కొరతతో పాటు ప్రభుత్వం వేతనాలు మంజూరీ చేయకపోవ డంతో ఏడు మాసాల వేతనాలు కూడా నిలిచి పోయినట్లు తెలుస్తోంది. దీంతో పంచాయతీ కార్మికులకు పండుగలకు పస్తులు ఉండే పరిస్థి తులు నెలకొన్నాయి. వేతనాలు రాక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని పంచాయతీ కార్మికులు వాపోతున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఆశలు...**

గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన మల్టీపర్పస్ వర్కర్‌లు కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టు కున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే తమ బతుకులు మారుతాయని ఆశిం చినప్పటికి ఆ ఆశలు నిరాశే అయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటైన పది నెలల కాలంలో అనేక గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు అందడం లేదు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తారని బావించిన పంచాయతీ కార్మికులకు ఈ ప్రభుత్వంలో కూడా నిరాశే ఎదురైంది.

**మల్టీపర్పస్ వర్కర్ల విధులు...**

గత ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్‌లను నియమించి ఒక్కో కార్మికుడికి నెలకు రూ.8,500లు ప్రకటించింది. వీరంతా ఆయా గ్రామాల్లో పారిశుధ్యం మొదలు, ఆయా జీపీ కార్యదర్శులకు సహాయకారులుగా, పన్నుల వసూళ్లు, విద్యుత్ సమస్యలు, ట్రాక్టర్ నడపడం, నర్సరీ, డంప్‌యార్డు, శ్మశానవాటిక, తాగునీరు, ఇలా గ్రామాల్లో ఏ పనులు ఉన్నా వారే చేయాల్సి ఉంటుంది. వీటికి తోడు పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు అందుబా టులో ఉండడం లాంటి పనులు తలకు మించిన భారం అవుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే విధులు సక్రమంగా నిర్వహిస్తున్నా సకాలంలో వేతనాలు అందకపోవడంపై కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అప్పు తెచ్చి పండుగ చేసుకున్నం..**

**పులియాల రాజు, కారోబార్, పెగడపల్లి,**



మహాముత్తారం జయ శంకర్ భూపాలపల్లి గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ సిబ్బందికి ఆరు, ఏడు మాసాల నుంచి జీతాలు రావడం లేదు. జీతం వస్తెనే కుటుంబాన్ని పోషించుకోగలం. దసరా పండుగ వస్తుందని జీతాలు ఇవ్వాలని ఎంపీడీ ఓను కోరినం. ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ రిలీజ్ చేసింది చెక్కులు కొడుతున్నమని చెప్పిండు. కానీ దసరా, దీపావళి పండుగలు పోయినయి. ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదు. జీతాలు రాక పోవడంతో అప్పులు తెచ్చి పండుగను చేసుకున్నం.

**ఐదు నెలలుగా జీతాలు రాలేదు..**

**పంగ ఎల్లమ్మ పారిశుద్ధ్య కార్మికురాలు**



మహాముత్తారం, జయ శంకర్ భూపాలపల్లి మహాముత్తారం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురా లిగా పని చేస్తున్న. గత ఐదు నెలలుగా జీతాలు రాలేదు. ప్రభుత్వం మా గోస పట్టించుకోవాలే. మాకు జీతాలు సక్రమంగా నెలనెలా ఇయ్యాలే.

**ఉద్యోగ భద్రత కల్పించాలే..**

**కాసర్ల మల్లయ్య, పారిశుద్ధ్య కార్మికుడు**



అన్‌సాన్‌పల్లి, మల్హర్ జయశంకర్ భూపాల పల్లి ఊర్లలో చెత్త లేకుండా శుభ్రం చేసే మాలాంటి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలే. ఎన్నో ఏండ్లుగా పంచాయతీ కార్మికుడిగా పనిచే స్తున్న. జీతాలు కూడా సరిగ్గా వస్తలేదు. కుటుం బాన్నిపోషించడం కష్టమైతాంది. నెలనెలా జీతాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తూ మా జీవితాలు బాగుపడుతయ్.



సంపాదకీయం

# విద్యా,వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్య రంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవంత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టిపోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరీకి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు.

పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని ఛైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగు తుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్దితో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది.

# నిజాయితీ కొరవడుతున్న కేసులు

## అసలు దోషులను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

న్యూఢిల్లీ, నినాదం:

రజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి. పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంది.

దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95




శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం.

### ఇలా కేసులు నమోదైన వారు

బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడిరది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడిరది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది.

తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# మండిపోతున్న వంటనూనెల ధరలు

## రోజురోజుకూ పెరుగుదల దిగుమతి సుంకాన్ని పెంచిన కేంద్రం

హైదరాబాద్ :

వంటనూనెల ధరలు మంటలు మండి పోతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు, శుభకార్యాల వేళ వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90లు నుంచి రూ.95లకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 110–115 లకు ఉండగా ప్రసుత్తం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటర్ రూ. 135లకు, సన్‌ఫ్లవర్ రూ.145 లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకుగాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్క సారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ నూనె లీటర్ ధర రూ. 150 నుంచి రూ. 160 ల వరకు, రైస్ బ్రాన్ ఆయిల్ లీటర్ రూ.150ల నుంచి రూ.160ల వరకు, మస్టర్డ్ ఆయిల్ (ఆవనూనె) రూ.200 ల నుంచి రూ. 210 ల వరకు, పూజలకు ఉపయోగించే దీపారాదన నువ్వుల నూనె సైతం లీటర్ రూ.150ల వరకు పెరిగాయి. అంతేకాకుండా 15 లీటర్ల సన్‌ఫ్లవర్ ఆయిల్ టిన్ ధర గత నెలలో రూ. 1,750 లు కాగా ప్రస్తుతం రూ. 2,250 లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు మరో రూ.5 లు అధనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె గింజల ఉత్పతి కేవలం 5 శాతమేనని, విదేశాల నుంచి దిగుమతి మిగితా 95 శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా చార్జీలు, జీఎస్టీ, వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అధనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణాలని వ్యాపారులు పేర్కొంటున్నారు. నూనె గింజలు, పామాయిల్ పంటల సాగును సబ్సిడీతో ప్రోత్సహించాలి మన దేశం 95 శాతం వంట నూనెలను విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. కారణం మనదేశంలో రైతులు నూనె గింజలను పండిరచకుండా పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలను మాత్రమే పండిస్తున్నారు. నూనె గింజలకు మద్ధతు ధర ఎక్కువగా నిర్ణయించి, రైతులకు విత్తనాలను, ఎరువులను సబ్సీడీపై అందించి నూనె గింజలు, పామాయిల్ సాగును ప్రోత్సహిస్తే ధరలు ఇక్కడ తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే నూనెల ధరలను నియంత్రించలేము. నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నంత కాలం పరిస్థితి ఇలానే ఉంటుంది. ప్రభుత్వాలు ఇకనైనా నూనె గింజల సాగుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి.



# విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు గుణపాఠం తప్పదు

## బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్

న్యూఢిల్లీ :

దేశంలో జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అన్నారు. విద్వేష రాజకీయాలు ఎంతో కాలం మనలేవని, జనం మధ్య విద్వేషాలను ప్రేరేపించే వారికి జనం ఫుల్ స్టాప్ పెడుతారని ఆయన వ్యాఖ్యానించారు.బీహార్‌లో నాలుగు స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు తేజస్వి యాదవ్ ఈ విధంగా స్పందించారు. బీహార్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్న నాలుగు స్థానాలను తామే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాగా, జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటే బీహార్ సహా పలు రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా మహారాష్ట్రలో కూడా ఈ నెల 20న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరనుంది. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిరచనున్నారు.

# అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా కల్పించే కేసులో

## సుప్రీం నాలుగు తీర్పులు

న్యూఢిల్లీ : అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా కల్పించే కేసులో .. ఇవాళ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నాలుగు రకాల తీర్పులను వెలువరించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నాయకత్వంలోని ఏడుగురు ధర్మాసనం ఈ తీర్పుల గురించి తెలిపింది. ఏఎంయూ కేసులో నాలుగు రకాల అభిప్రాయాలు ఏర్పడ్డాయని, దీంట్లో మూడు రకాల వ్యతిరేక తీర్పులు ఉన్నట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు. మెజారిటీ తీర్పు తనతో పాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రా రాసినట్లు సీజే వెల్లడిరచారు. జస్టిస్ సూర్యకాంత్, దీపాంకర్ దత్త, సతీశ్ చంద్ర శర్మలు సపరేట్ తీర్పులను ఇచ్చినట్లు జస్టిస్ చంద్రచూడ్ చెప్పారు. విద్యా సంస్థ నియంత్రణ, పరిపాలన విషయంలో పార్లమెంట్‌లో చట్టం చేసినా.. ఆ విద్యాసంస్థకు ఉన్న మైనార్టీ హోదాను రద్దు చేయరని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

# ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యాత

## పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు

న్యూఢిల్లీ, నినాదం:



దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కల వారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి ‘మధ్యస్థంగా’ ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ ‘సంతృప్తికరమైన’ కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

# నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై అప్రమత్తం

- ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి
- ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







**పినపాక,అక్టోబర్ 8, నినాదం న్యూస్**
నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం నాడు ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్లను ఎస్పీ సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ముందుగా పోలీస్ స్టేషన్ లో పనిచేసే సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున కేటాయించిన ప్రభుత్వ సామాగ్రిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులపరంగా, వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు. వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు.కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అందరికి చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించే విధంగా పలు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై రాజేందర్,ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ మరియు టిఎస్ఎస్పి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ 2.80 కోట్ల విలువైన గంజాయి కాల్చివేత



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**
భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేసుల్లో పట్టుబడిన రూ 2.80 కోట్ల విలువైన 1132 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు దహనం చేశారు. డిస్పోజల్ కమిటీ అధికారి డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఏడబ్ల్యుఎం కన్సల్టింగ్ వారి తల్లాడ మండలం గోపాల్‌పేట్ దహన కేంద్రంలో ఈ గంజాయిని దహనం చేయించారు. ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీసా బేగం సమక్షంలో గంజాయి దగ్ధం చేయించారు. గంజాయి దహనం చేయించిన ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి. కమలాసన్‌రెడ్డి అభినందించారు

# శుభకార్యాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మం, నవంబర్08(నినాదం న్యూస్)**



ఖమ్మం నగరంలో జరిగిన పలు శుభకార్యాలకు మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. శుక్రవారం ఖమ్మం బోనకల్ రోడ్ లక్ష్మి గార్డెన్స్ నందు సరిపూడి మురళీధర్ గారి కుమారుడు మణికంఠ విజయ్ వెడ్స్ సాయినంద వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. బోనకల్ రోడ్ శాంతి నగర్ నందు అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా గారి లా-పామ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎస్.ఆర్ గార్డెన్ నందు సుంకర నరసింహారావు కుమార్తె కిరణ్మయి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పల్లా రోస్ లీనా,నాగండ్ల కోటేశ్వరరావు, లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వర రావు, తిరుమల రావు,దిలీప్,మేకల సుగుణరావు,పల్లా రాజశేఖర్,ప్రచార కార్యదర్శి షకీనా, నరసింహా రావు,షేక్‌ఉస్మాన్,దయాకర్,మున్నా,చంటి,కిషోర్,ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా పుస్తకాల పంపిణీ

**సత్తుపల్లి నవంబర్ 8 (నినాదం న్యూస్)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తుమ్మల అభిమానులు గ్రామంలోని పాఠశాల పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆళ్ళ రాజా మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువజన నాయకులు తుమ్మల యుగంధర్ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన
- సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, నవంబర్08( నినాదం న్యూస్)**
విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, అన్ని రకాల మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు. గురుకుల పాఠశాల,కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంది, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు తెలిపి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పాఠశాల,కళాశాల కలియతిరిగి, ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ, మంత్రి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలయిన దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆర్జేసి కృష్ణ పుట్టినరోజు వేడుకలు





**ఖమ్మం, నవంబర్08(నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్.బి.ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కృష్ణ దంపతులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆర్జేసి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పలు పార్టీల నాయకులు,విద్యా సంస్థల యజమానులు, ప్రజా సంఘాల నాయకులు కృష్ణనీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్,బిఆర్ఎస్ నాయకులు యర్రా అప్పారావు, డి.రవినాయక్, బొజెడ్ల రాంమోహన్, ప్రవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు మద్ది ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్ ,మున్నూరుకాపు సంఘం నాయకులు మాటేటి రవి,పసుపులేటి వెంకట్, బిఆర్ఎస్ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

- రోగులకు బ్రెడ్డు ,పండ్లు పంపిణీ





**ఖమ్మం, నవంబర్ 8 నినాదం న్యూస్**
సింగరేణి మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు భారీగా పాల్గొని భాణ సంచాలను కాలుస్తూ కేక్ ను కట్ చేసి స్వీట్లను పంచారు. అనంతరం మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు బ్రేడ్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను, మంచి పరిపాలనను అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలను పొంది నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పీసీసీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, డైరెక్టర్లు ఐలయ్య, దేగల ఉపేందర్, రోశయ్య,వాణిజ్యవిభాగంజిల్లా నాయకులు సురేందర్ మనియర్,లీగల్ సెల్ జిల్లా నాయకులు నర్సింగ్ శ్రీనివాస్, పార్టీ జిల్లా నాయకులు బానోత్ రామ్మూర్తినాయక్, ఇమ్మడి తిరుపతి రావు,గుగులోత్ భీముడు, మేదరిటోనీ, మల్లెల నాగేశ్వరారావు, మాజీ సర్పంచ్ ధరవత్ భద్రునాయక్,బానోత్ రాందాస్, గోపాల్, దారావత్ వినోద్ నాయక్, షబ్బీర్, హనీఫ్, తాజుద్దీన్, గౌస్ పాషా, అదేర్ల రాములు, గమిడినర్సంహారవు, తోటకూరి రాంబాబు, కడియాల సుధాకర్, హర్షనాయక్, సాయికిరణ్, యకూబ్ అలీ,మంగ్యపద్మ, బాలు, కళ్యాణ్, రాజేష్ నాయక్ , హారు నాయక్ పాల్గొన్నారు.



# కొండ కోనల్లో గిరి పుత్రులకు వైద్య సేవలు భేష్



**ఆళ్లపల్లి నవంబర్ 8 నినాదం న్యూస్**
ఆళ్లపల్లి మండల పరిధిలోని దట్టమైన అడవి ప్రాంతం మధ్యలో గిరి పుత్రులు నివసించే గ్రామం బూసరాయి గిరిజనుల కోసం కొండ, కోనలు నడుమ దాటి వైద్యం అందించి ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర సేవలను పలువురు కొనియాడుతున్నారు. ఊరి దూరం సమాజానికి వెలు వేయబడినట్లుగా జీవనం సాగించే గిరి పుత్రుల జీవన విధానం ఆగమ గోచారం ఎటువంటి మౌళిక సదుపాయాలు పొందకుండా అనాగరిక జీవితం అవలంబించే గిరి పుత్రుల గుండెచప్పుడు విన్న సంఘమిత్ర వైద్య బృందం స్పందించిన తీరు పలువురును ఆకర్షిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధులు శారీరక రుగ్మతలు కలిగి ఆగమ గోచరంగా జీవించే గురి పుత్రులకు వైద్య సేవలు అందించడం అమోఘం. అటవీ ప్రాంతం మధ్యలో ఉండే భూసరాయి గూడానికి రహదారి, విద్య, వైద్యం విద్యుత్ సౌకర్యం లేకుండా అనాగరిక గిరి పుత్రుల జీవితం ప్రాచీన జీవిత విశేషాలను గుర్తుతెస్తాయి. ఎటువంటి అనారోగ్యానికి గురైన అటవీ సంపద ఆధారం పెట్టుకుని జీవనం సాగిస్తున్న గిరిజనులు అటవీ ఉత్పత్తుల మందులను వాడుతూ ఉంటారు. భూసరాయి గూడానికి తాగునీరు సౌకర్యం లేని ప్రాంతంలో జీవించడం విశేషం. అటువంటి రహదారి సౌకర్యం లేని మారుమూల ప్రాంతానికి వెళ్లి కొండ కోనలు దాటుకుంటూ భూసరాయి గ్రామాల్లో నివసించే గిరి పుత్రులకు వైద్య సేవలు అందించడం సంఘమిత్ర వైద్యురాలుకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది. అక్కడి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సేవలు స్వాగతిస్తూ గిరిపుత్రులు ఆనంద వ్యక్తం చేస్తూ స్వాగత సుమాంజలి పలికారు. ఈ సందర్భంగా వైద్యురాలు సంఘమిత్ర నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ... గిరి పుత్రులకు వైద్య సేవలు అందించడం నా జీవిత లక్ష్యమని దీంతో నా జీవితం జన్మం తరించిందని ఆమె అన్నారు.



# ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా భారీ ర్యాలీ

- 1000మంది ఆటో డ్రైవర్లకు సరుకులు పంపిణీ





**సత్తుపల్లి నవంబర్ 8 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో ఆటోలు, మోటారుసైకిళ్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటినుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన ప్రధాన రహదారి మీదుగా డీజే సౌండ్స్ హోరీరుతో జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన సభలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ మాకంటూ సొంతంగా ఆశయాలు ఏమీ లేవని, ప్రజలకు శక్తివంచన లేకుండా సేవలు అందించడమే మా ఆశయమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కాగితాల్లోనే చూపించిన అభివృద్ధిని ప్రస్తుతం తాము చేసి చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే వందలాది కోట్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయరంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచేందుకు ఎస్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇండోర్ స్టేడియం, జేవీఆర్ కళాశాలలో అవుట్డోర్ స్టేడియం నిర్మాణాలు చేపడతామన్నారు. దీంతో పాటు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడిటోరియాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తాము ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వసతిగృహ విద్యార్థుల వసతుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసి చాలా బాధపడ్డామన్నారు. వెంటనే ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 1.80కోట్ల నిధులు వసతిగృహాల మౌలిక వసతుల ఏర్పాటుకు మంజూరు చేయించామన్నారు. ప్రతి కళాశాలకు రూ. 5 లక్షలు కేటాయించి ఆ వచ్చే వడ్డీతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇవ్వదలిచామన్నారు. వసతిగృహ విద్యార్థులకు ముఖ్యమంత్రి 40శాతం కాస్మాటిక్ ఛార్జీలు పెంచడంపై సభా ముఖంగా రేవంత్రెడ్డికి ఎమ్మెల్యే దంపతులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేరున కేక్ కట్చేశారు. సీఎం రేవంత్రెడ్డి జన్మదినం సందర్భంగా సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన 1000మంది అటో డ్రైవర్లకు ఎమ్మెల్యే రాగమయి దంపతులు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన నిత్యావసర కిట్స్ లో 10 కిలోల బియ్యంతో పాటు పంచదార, మంచినూనె, కందిపప్పు, బొంబాయి రవ్వ, గోధుమ రవ్వతో కలిపి మొత్తం రూ.1200 విలువగల సరుకుల కిట్ ను ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ దోమ ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ తోట సుజలరాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణుబాబు, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, చలసాని సాంబశివరావు, కమల్ పాషా, గాదె చెన్నకేశవరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఉడతనేని అప్పారావు, కొత్తూరు ప్రభాకరరావు, వెల్ది జగన్మోహనరావు, జక్కుల ప్రభాకర్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, పింగుల సామేలు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి, కంటె నాగలక్ష్మి, నాగుల్మీరా పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో స్వీట్లు పంచుకొని సంబరాలు**





**మణుగూరు నవంబర్ 8 (నినాదం న్యూస్) :**
మణుగూరు పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పినపాక కరకగూడెం అశ్వాపురం బూర్గంపాడు మణుగూరు మండలాల్లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. మణుగూరు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ ఆఫీసులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా కేకును కట్ చేసి కార్యకర్తలతో సీట్లు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టు వదలని విక్రమార్కుడిగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన శనిని వదిలించిన మహాయోధుడు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. దొరల చేతుల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రం మరల ప్రజల చేతిలో పెట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి పాలనను ఆయన అభినందించారు. ప్రజల అవసరాల దృష్ట్యా ప్రజల సమక్షంలోనే నిర్ణయం తీసుకునే అతిపెద్ద ప్రజాస్వామ్య రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ మహిళలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఆచితూచి అడుగు వేస్తూ నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయట వేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు. కుల గణనను విమర్శిస్తున్న ప్రతిపక్షాలకు చెంపపెట్టుగా నిజమైన పేదవాడిని బయటకు తీయడమే ప్రభుత్వ లక్షణం అని అన్నారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వంగా రైతు సంక్షేమాల కోసం నిరంతరం పాటుపడే సీఎం రేవంత్ రెడ్డి సేవలు సిరస్మరణీయమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉండగా రాష్ట్రంలో దొరల పాలన సాగించి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజా సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఆమోగ్యము తోనే ప్రతి సంక్షేమ పథకం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. దొరల పాలనలో రాష్ట్రంలో రైతు భరోసా రైతు బంధువు అర్హులైన వారికి ఇవ్వకుండా అన అర్హులకు ఇచ్చి పేదలపై ఉక్కుపాదం మోపిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా చట్టాలను కూడా సవరించి పాలన అవశేషాలను ప్రజల ముందు ఉంచుతున్నామని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలతో ప్రజలకు దగ్గర అయ్యేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోయిన ఆరోపణ చేస్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ త్రిపాఠి**



**చింతపల్లి, నవంబర్ 8 (నినాదం న్యూస్) :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ త్రిపాఠి హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె వివిధ శాఖల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ధాన్యం కొనుగోలు తీరు సక్రమంగా లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యాన్ని జల్లి వేయకపోవడం, అధికంగా తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కూడా మిల్లుకు పంపడం, రికార్డులను సక్రమంగా రాయకపోవడం తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఏ ఈ ఓ .ను ఆమె సస్పెండ్ చేశారు. కొనుగోలు కేంద్ర ఇన్చార్జి , సీఈఓ రాజశేఖర్ రెడ్డి రైతులకు సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పని తీరును సక్రమమైన పద్ధతిలో మార్చుకోవాలని ఆమె ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ పండించిన సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర, బోనస్ పొందాలని కోరారు. రాత్రి వేళల్లో మంచు కురవడంతో ఎండకు ఆరబెట్టిన వరి ధాన్యం కూడా తడిసిపోయి తేమ శాతం పెరుగుతుందని కలెక్టర్ ముందు రైతులు వాపోయారు. తేమ శాతం అధికంగా ఉన్నప్పటికిని తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ ను కోరారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె మండల కేంద్రంలో, మండలంలోని విరాట్ నగర్ లో కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎలాంటి శిక్షణ పొందని వారి చేత సర్వే చేయించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నిర్వహణ కోసం సక్రమంగా సూచనలు, సలహాలు ఇవ్వకపోవడం, పర్యవేక్షణ లోపం, తదితర అంశాలపై ఎంపీడీవో పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని కుటుంబ సర్వే నుంచి తప్పించాలని ఆమె సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమణారెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జల్దా హరీష్ , తాసిల్దార్ రమాకాంత్ శర్మ, ఏఎంసీ కార్యదర్శి వేణు, పిఎసిఎస్ సీఈవో రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలి

**• భూపాలపల్లి కలెక్టర్ రాహుల్**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 08 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్న శ్రీ బాల మురుగన్ కాటన్ ఇండస్ట్రీస్ మరియు శ్రీ ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వే బ్రిడ్జి పని తీరు, పత్తిలో తేమ శాతం పరీక్షలు నిర్వహించే తీరు, పత్తి మిల్లుల పని తీరును పరిశీలించి పత్తి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు పత్తి కొనుగోలు ప్రక్రియ జరపాలని తెలిపారు. పత్తి అమ్మకానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు పత్తిని విక్రయానికి వచ్చే సందర్భంలో వ్యవసాయ లేదా రెవెన్యూ శాఖల నుంచి జారీ చేసిన ధృవీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగితే "కాట" యాప్ లో ఛాటింగ్ ద్వారా రైతుల సమస్యలను తెలియ చేయాలని తెలిపారు. పత్తి విక్రయించిన రైతులకు స్వల్ప వ్యవధిలోనే డబ్బును వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనకశేఖర్, తహసిల్దార్ హేమ, సీసీఐ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నాం



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 08 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట మరియు మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించండంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి 9వ తేదీ శనివారం, 10వ తేదీ ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డేస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా కేంద్రంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) ప్రారంభం

**• క్షేత్ర స్థాయిలో భాదితులకు మెరుగైన సేవలు**
**• భూపాలపల్లి ఎస్పి శ్రీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 08 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయ సమీపంలో సిసిఎస్ ను ఎస్పి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, ఆర్థిక నేరాలు, దొంగతనాలు, ప్రభుత్వ నిషేధిత అక్రమ వ్యాపారాల నియంత్రణే లక్ష్యంగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను జిల్లా కేంద్రంలో ప్రారంభించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ అన్నారు. నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ, ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు సమస్యలు తలెత్తితే, పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో భాదితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషిచేస్తుందని ఎస్పి పేర్కొన్నారు.సిసిఎస్ లో ప్రస్తుతం ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలు, హెడ్కానిస్టేబుల్ , కానిస్టేబుళ్లు ఉన్నారని, సిసిఎస్ అధికారులు నేరాల నియంత్రణ, సమాచారం సేకరణ, కేసుల దర్యాప్తు చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ , నగేశ్, రత్నం, సి.సిఎస్, ఎస్సై లు రమేష్ ,సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**కోదాడ (మోతే), నవంబర్ 8(నినాదం న్యూస్):** గ్రామాలలో ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నూతన ఆలయాల నిర్మాణాలతో పాటు పురాతన ఆలయాల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.మోతే మండలం పరిధిలో నరసింహపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేవాలయాల నిర్మాణానికి మంజూరు చేసిన 40 లక్షల రూపాయలు, గ్రామస్తులు విరాళాలు అందించిన 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి, దేవాలయం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాలు ఆధ్యాత్మికత చింతను అలవర్చుకొని మనసు ప్రశాంతంగా ఉంచుకునేందుకు ద్రోహదా పడతాయని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు...

**మత్స్య సహకార సంఘం సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తాం...**

అనంతరం మండల పరిధిలోని నరసింహపురం, ఊర్లగొండ ,తుమ్మ గూడెం గ్రామాలలో చెరువులలో మత్స్య కార్మికులతో కలిసి చేప పిల్లలను చెరువులలో వదిలారు. చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కోదాడ మాజి శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు, మాజి జడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు ,మాజి యం పి పి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి, బయ్య నారాయణ , మాతృ నాయక్ మైనం పాటి ,గుర్వా రెడ్డి ,నూకల మధు సుధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ అశోక్ రెడ్డి ,,గడ్డం రామి రెడ్డి వెలుగు వీరన్న, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా గ్రేటర్ వరంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వరంగల్ ప్రతినిధి నవంబర్ 08 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని 42వ డివిజన్ రంగ సాయి పేట కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం 42వ డివిజన్ రంగశాయిపేట లోని బొడ్రాయి సెంటర్‌లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు.బోలుగొడ్డు అనిల్, కక్ర కుమార్, అవునూరి కుమారస్వామి, ఏం డి బషీర్, పూసల కిరణ్, విలాసాగరం శ్రీనివాస్, జునుక రమేష్, చంద్రమౌళి, పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం




**కోదాడ (అనంతగిరి), నవంబర్ 8 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్,రాష్ట్ర పార్టీ నాయకులు ముత్తినేని శైలేశ్వరరావు,పార్లమెంటరీ పార్టీ నాయకులు కొల్లు నరసయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో లేకపోయినా నేటి కీ ఎంతోమంది కార్యకర్తలు పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని పేర్కొన్నారు.దేశంలో ఏ ఇతర ప్రాంతీయ పార్టీకి లేనటువంటి గౌరవం తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు.సభ్యత నమోదుని మండలంలో అత్యధికంగా నమోదు చేయించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. అనంతగిరి మండల అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు,త్రిపురవరం గ్రామ శాఖ కొత్తా నరేష్ రెడ్డి, సాయన్న ,రాంబాబు,నరేష్, వీరబాబు,సాయి,నరసయ్య, వెంకట్,నరేష్,అర్జున్,శివ,మంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి), నవంబర్ 8 (నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు.శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో దాతలుగా కోదాడ పట్టణ వాస్తవ్యులు దేవ పంగు రమేష్, రమణ, దేవపంగు మురళీ, స్వర్ణ, బొడ్డుపల్లి వెంకటయ్య, రమణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య ,ముత్తిని కోటేశ్వరరావు ,గాదం శ్రీను, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, జంగ శ్రీను ,ఎర్ర సాని రవి, పాలకి నరసింహారావు, 350 మంది అయ్యప్పలు పాల్గొన్నారు. నేడు కొండపై గల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో మహా మండల అగ్నిగుండ పూజా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లుగా చైర్మన్ వాసు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ముచ్చర్ల పెంటమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, నవంబర్ 8 (నినాదం న్యూస్):** నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు ముచ్చర్ల ఏడు కొండల్ యాదవ్ మాతృమూర్తి ముచ్చర్ల పెంటమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.పీ.ఏ పల్లి మండలంలోని కోదండపురం గ్రామంలో శుక్రవారం ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఓరుగంటి యాదయ్య ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి ,నవంబర్ 8 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు శుక్రవారం ముఖ్యమంత్రిని కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**• దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**• డీపీఎం గోవింద్ చౌహాన్**



**మంగపేట, నవంబర్ 8 (నినాదం న్యూస్):** రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని డీపీఎం గోవింద్ చౌహన్ అన్నారు. శుక్రవారం సెర్ప్ డీఆర్డీఏ ఆధ్వర్యంలో మంగపేట మండలం కమలాపురంలో శ్రీ విఘ్నేశ్వర గ్రామ సంఘం, నర్సింహా సాగర్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటను అమ్ముకోవాలన్నారు. పంటను అమ్ముకోవడంలో దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. సన్న రకం రూ. 2320, దొడ్డు రకం రూ. 2300లను ప్రభుత్వం మద్దతు ధరగా చెల్లిస్తోందని ఆయన తెలిపారు.

## విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

**- పొలంబాటలో ఏఈ వెంకట్‌రెడ్డి**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రైతులు విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఏఈ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ములుగు మండలం కాసిందేవ్ పేట్ గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయాలు, రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే 10 మంది రైతులతో తమ మోటర్స్ కి కెపాసిటర్స్ అమర్చి కెపాసిటర్స్ వల్ల కలిగే సదుపాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, తమ సమస్యలను వారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యుత్ ప్రమాదాలు, జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, ఎల్ ఐ రాంధన్, లైన్మెన్ జీవన్, ఏఎల్ఎం రాజేశ్వర్ రావు, కట్టర్ గణేష్, రైతులు వెంకటేశ్వర రావు, పోతిరెడ్డి రంజిత్, తోకల రమేష్, సుంకరి శ్యామ్, మహిపాల్, అజ్మీర రాజు, కన్నెబోయిన మహేందర్, స్వామి రావు, సుధాకర్ రావు, అజ్మీర విజేందర్, అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 17న ములుగులో ఉచిత వైద్య శిబిరం


**ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్):** ఈ నెల 17న ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ప్రక్కన జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న తెలిపారు. ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తారని, కంటిలో లోపం ఉంటే హైదరాబాద్‌లో ఉచిత ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ వైద్యశిభిర ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి హజరు కానున్నట్లు ఆయన తెలిపారు. నాలుగో విడతలో బాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్యశిభిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఉచిత పరీక్షలు చేయించుకునే వారు ముందుగా ట్రస్టు కార్యాలయంలో పేరు నమోదు చేయించుకోవాలని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



**మంగపేట, నవంబర్ 8(నినాదం న్యూస్):** మంగపేట మండలంలోని కస్తూర్బా మహిళా మండలి అనాధాశ్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం మహిళా నాయకురాలు కొమరగిరి సామ్రాజ్యం, తూడి భగవాన్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్, మహబూబ్ ఖాన్, పూణేమ్ ప్రశాంత్, జాగర్లమూడి నాగేశ్వరరావు, కొప్పాక హనుమంతరావు, చాదా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, ప్యాడ్‌లు పంపిణీ



**చౌటుప్పల్, నవంబరు 07(నినాదం న్యూస్):** ఎస్.లింగోటం మాజీ సర్పంచ్ బీమిడి శంకరాజీ జ్ఞాపకార్థం తనయుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ప్రదీప్‌జీ సమకూర్చిన ఆల్ ఇన్‌వన్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్‌లను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కాంగ్రెస్ భిక్షపతి నాయక్



**మహేశ్వరం, నవంబర్ 08 (నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి డీఎంకే ఫంక్షన్ హాల్‌లో సీనియర్ నాయకులు జర్పుల వసంత ఫకీరా నాయక్, మెగావత్ ప్రమీల పంతు నాయక్ కుమార్తె నందిని – దీరాజ్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవ సంఘం ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అపర్ణ బిక్షపతి నాయక్, తెలంగాణ రాష్ట్ర సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ నాయక్, జర్పుల పెంట్య నాయక్,లీల చిన్న నాయక్, రామావత్ పద్మ సిత్య నాయక్, కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం : కొలను



**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్)**
అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా మంజురైన సీఎం సహాయ నిధి మంజూరు పత్రాలు, చెక్కులను కొలను హనుమంత రెడ్డి బాధితులకు, బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అందులో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటకు చెందిన బాధితులతో పాటు, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ గాజులరామారం 125 డివిజన్, సూరారం129 డివిజన్ల లోని చెందిన వాసులు యేసుదాస్ డేవిడ్, నర్సింహా ప్రసాద్, పద్మిని లకు రూ 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డా" అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పందరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, పద్మ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో సిఎం జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా నాయకులు,కార్యకర్తలతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ల పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పందరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పద్మ రావు, మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## రాజీవగృహకల్పలో భూకబ్జాలను అరికట్టండి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో బ్లాక్ నంబర్ 12,24,32 ల వద్ద గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని వెంటనే ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ నాయకత్వం కుత్బుల్లాపూర్ రెవిన్యూ అధికారి రెహమాన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప పక్కన ఉన్న ప్రభుత్వ భూమి పై కబ్జాదరుల కన్నుపడిందని,బ్లాక్ నంబర్ 24,32,12ల పక్కన ఉన్న ప్రభుత్వభూమిలో గతంలో నిర్మాణాలు చేపడితే అధికారులు కూల్చివేశారని తహసిల్దార్‌కు వివరించారు. ఆ భూమి తిరిగి కబ్జాలకు గురయిందని,తప్పుడు పత్రాలు సృష్టించి సుమారు 30 లక్షలకు అమ్మినట్టు ప్రచారం జరిగుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయంపై అనేక పత్రికలో కూడా కథనాలు వచ్చాయని అన్నారు. అలాగే ప్రభుత్వ సూచికలైన లేకపోతే ప్రజలకు ఉపయోగపడే విదంగా అంగన్వాడీ సెంటర్ లేక వ్యాయమ శాల,గ్రంధాలయం లాంటి వాటి కోసం కేటాయించాలని కోరారు. లేని పక్షంలో హైడ్రాకు పూర్తి వివరాలతో కూడిన ఫిర్యాదు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం,కార్యవర్గ సభ్యులు హరినాథ్,సిపిఐ నాయకులు సామెల్,రవి, రాములు,యాదగిరి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని

**- ఎమ్మెల్యేకు రజక సంఘం వినతి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి వివేకానందను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్, సత్యనారాయణ, సంఘం నాయకులు సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్**

**మహేశ్వరం, నవంబర్ 8 (నినాదం న్యూస్)**
ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి ఎంపిటిసి ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో టపాకాయలు కాలుస్తూ కేక్ కటింగ్, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిలా శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ మాట్లాడారు. ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కిరణమని అన్నారు. అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిక్షణం అలుపెరుగని పనిచేస్తున్న నాయకుడన్నారు. ప్రతిరోజు ప్రజలే ధ్యాసగా ప్రజా సంక్షేమ అభివృద్దే ధ్యేయంగా పోరాటం చేస్తున్న ప్రజా నాయకుడు రేవంత్



రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం కలుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అన్ని రంగాలలో దూసుకెళ్తుందని తెలియజేశారు. తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని, ప్రభుత్వ పథకాలతో పేద ప్రజల పక్షాన నిలుస్తుంది అన్నారు. విద్య, ఉద్యోగ,ఆర్థిక, , సామాజిక,రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉండడం కులగణన లేకపోవడమే ప్రధాన కారణమని భావించి, ఎన్నికల ముందు కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్టుగానే కులగణనకు శ్రీకారం చుట్టిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, గౌరవనీయులు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అద్యక్షులు రామకృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, మాజీ సర్పంచ్ వేణు పంతులు, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, బిక్షపతి, లక్ష్మణ్ నాయక్, మాలె మల్లేష్, బుచ్చయ్య, శ్రీరాములు, వెంకటయ్య, అజ్గర్ అలీ, శంకర్, మల్లయ్య, మంకీ శ్రీను, కృష్ణ, లకృతి నాయక్, జవహర్ లాల్, మోత్యా నాయక్, శేఖర్, క్యామ రాజేష్, స్టాలిన్, ఎర్రోళ్ల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్, బోస్ రవి, విజయ్, రాజేందర్ గౌడ్, మహేష్, రమేష్, రాజు, ఇమ్రాన్ బాబా, రామకృష్ణ, మల్లేష్, హరి, రేణు, బాలకృష్ణ, శివ, చెన్నయ్య, రమణ, శ్రీకాంత్, శ్రీను, వెంకటేష్, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే







**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్ )**



యువత క్రీడల్లోనూ రాణించాలి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "కేలో ఇగ్నైట్ స్పోర్ట్స్ మీట్"ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు వారికి ఇష్టమైన క్రీడల్లో సత్తా చాటుతూ విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల క్రితం 150 మందితో ప్రారంభమైన ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ నేడు 500 మంది విద్యార్థులతో మంచి విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా తీర్చిదిద్దడంలో విశేషంగా కృషిచేస్తున్న ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీకి



నా అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు పూజారి వసంత లక్ష్మణ్, డప్పు కిరణ్, ఆప్షన్ సభ్యులు వెంకటేష్, ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఎన్.ఎస్.రెడ్డి, సివిల్స్ డీన్ ఎన్. అనుష్ రెడ్డి, డైరెక్టర్ వి. పవన్ కుమార్, ప్రిన్సిపల్ ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**- మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 8 (నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నినాదం జర్నలిస్టుతో మాట్లాడారు... ప్రతి నిరుపేదకు అండగా, నిత్యవసరాలు ఉచితంగా పంపిణీ ప్రపంచ దేశానికి గడగడ లాడించిన మహమ్మరి కరోనా సమయంలో చేయూతనందించి తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచి, విద్యార్థులకు ఉన్నంత స్థాయికి ఎదగడానికి భరోసా కల్పించారు. బాలాపూర్ మండలంలోని అన్ని కాలనీ, గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించామని వివరించారు. గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, అన్నివేళల్లో విద్యార్థులకు నిరుపేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరుపేద కు కుటుంబాలకు, పాఠశాల విద్యార్థులకు, డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, సిసి రోడ్లు, నిరుపేద పెండ్లిల కు, ఆపద బంధువుల హాజరై, ప్రతి గ్రామములో ఆలయాలు అభివృద్ధి నిర్మాణం చేపట్టి అన్ని రంగాల్లో చేతనందించి రాబోయే తరానికి సీఎం రేవంత్ రెడ్డి గుర్తింపు ఉండాలన్నారు. మండలంలోని అనేక మంది పేద ప్రజలకు మేలు చేశారు. గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధిలో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి సీఎం ద్వారా ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన నాయకత్వంలో మండలాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. బలోపేతానికి కార్యకర్తలు నాయకుల సహాయ సహకారాలతో మండలంలో అన్ని వర్గాలవారిని కలుపుకుని అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు ఉండాలన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు మేయర్ కోరారు. 21వ డివిజన్‌లో సిసి రోడ్డు నిర్మాణం పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నర్సింహ రాజు, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బంగారు అనిత ప్రభాకర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, సుర్ణగంటి విజయ్, సుభాన్ యాదవ్, బొల్లపల్లి కుమార్, చారి, నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మహేశ్వరం, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమన్ గల్ మండల పరిధిలోని పిసిసి సుదిని రామ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ జగన్ నాయక్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర గిరిజన నాయకులు శ్రీనివాస్, కేశవులు, మాడుగుల జంగయ్య, పి. జ్యోతి, డేవిడ్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరైన, పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి సెక్రెటరీ డాక్టర్ జగన్ నాయక్ సీనియర్ సీనియర్



నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి నిరుపేద అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అన్ని రంగాల్లో రాణించా లన్నారు. సంక్షేమానికి సంతకం అభివృద్ధికి పర్యాయపదం రేపటి భావితరాల భవిష్యత్తుకు భరోసా పేదల కళ్ళల్లో ఆనందమే ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మా అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణలో మేయర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బైరుని చెరువు వద్ద శివాలయములో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ అయ్యప్ప మాల ధారణ స్వాములకు నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డిలు శుక్రవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్టోబర్ 30వ తేదీ నుండి నిర్విరామంగా నిరాటంకంగా వందలాదిమంది అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన వారికి వసతి తో పాటు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆగం పాండు ముదిరాజు సేవలను మేయర్ దంపతులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,స్వాములు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లను తొలగించండి

**- కందవాడ గ్రామస్తులు న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్**

**- ఆర్డిఓ, తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కందవాడ గ్రామస్తులు**



**చేవెళ్ల నవంబర్ 08(నినాదం న్యూస్):**
ఓటర్ల జాబితా నుంచి బోగస్ ఓట్లు తొలగించాలని కందవాడ గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో ఓటర్ల జాబితా నుంచి బోగస్ ఓట్లను తొలగించాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తాసిల్దార్ కృష్ణయ్యకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామంలో కొందరు నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం గ్రామానికి ఎలాంటి సంబంధం లేని ఎంఆర్ఎఫ్ కంపెనీలో పని చేసే బీహార్ యూ పి రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఆ గ్రామంలో ఓటర్లుగా పేర్లు నమోదు చేయించారు. వారికి మా గ్రామానికి ఎలాంటి సంబంధం లేదు. వారికి ఎలాంటి నిర్ధారణ పత్రాలు లేవని కావున వారిని మా గ్రామం ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పక్క రాష్ట్రాల వారి ఓట్లను నమోదు చేయించిన వారిపట్ల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని శ్యామ్ రాజ్, కన్నయ్య, నేరిగే సంజీవ, వడ్ల శ్రీకాంత్ చారి, మాల రవి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి కార్మికుల పక్షం

**ఐఎన్టీయూసీ మహిళా విభాగ కార్యాలయాన్ని ప్రారంభించిన అంబటి కృష్ణమూర్తి, కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం న్యూస్)**





ఐఎన్‌టియుసి ఎప్పుడూ కార్మికుల పక్షమే అని వక్తలు అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్పలో ఏర్పాటు చేసుకున్న నూతన ఐఎన్‌టియుసి మహిళ విభాగం కార్యాలయాన్ని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి, కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై శుక్రవారం నాడు ప్రారంభించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పారిశ్రామిక వాడలో, సంస్థలో కార్మికులకు ఎటువంటి ఆపదలు ఎదురైనా, ప్రతి ఒక్క సంస్థలో కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేస్తూ మినిమమ్ వేజ్ జీతం వారికీ చెల్లించకపోతే ఐఎన్‌టియుసి కార్మికుల పక్షాన ఎల్లవేళలా తోడుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ బి. లలిత, రాష్ట్ర ఐఎన్‌టియుసి మహిళ అధ్యక్షురాలు జ్యోతి చౌదరి, మేడ్చల్-మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ అధ్యక్షులు అనిల్ రెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి సుజాత యాదవ్, కొంపల్లి మున్సిపాలిటి అధ్యక్షురాలు కె. లలిత, బాచుపల్లి మండలం అధ్యక్షులు రాధ, 127 డివిజన్ అధ్యక్షురాలు మహాలక్ష్మి, జనరల్ సెక్రటరీ రజియా సుల్తానా, 131 డివిజన్ మహిళ అధ్యక్షురాలు కె



.మమత, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ అప్పారావు, దుండిగల్ మున్సిపాలిటీ మహిళ ఉపాధ్యక్షురాలు సుల్తానా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పద్మ రావు, సామ్రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల
## సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు వారి మాతృ సంస్థ అయిన దేశంలోని వివిధ నగరాలలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సాధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ విజయాల సంబరాల్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 6న ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్లో 20 రాష్ట్రాల నుంచి పదివేల మంది శ్రీ చైతన్య విద్యార్థులు మూడు గంటల్లో 600 గణితపు సూత్రాలను ఏకకాలంలో యూకే లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ఎదుట పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారని ఈ ఘనత సాధించిన విద్యార్థులందరూ 3-10 ఏళ్ల లోపు చిన్నారులే కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోల రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత బంధుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి
### -జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకంలోని రెండో విడుత డబ్బుల పై ఫ్రిజింగ్ ఎత్తి వేయకుండా దళిత వర్గాలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. దళితుల పక్షాన ఉండాల్సిన ప్రభుత్వం వారి కన్నీటికి కారణం అవ్వడం సమంజసమేనా ఆయన ప్రశ్నించారు?. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా దళితులకు కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.2లక్ష లు అదనంగా ఇస్తామని హామీ ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి దళితులను మోసం చేశారని దుయ్యబట్టారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండో విడుత డబ్బులు తప్పక ఇప్పిస్తామని అంటున్నారే తప్పా జరిగింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రెండో విడుత దళిత బంధు డబ్బులు వెంటనే చెల్లించాలని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, మారముళ్ళ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకున్న
## పట్టభద్రుల అందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు
### -ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి
### అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, నవంబర్ 8(నినాదం న్యూస్):**
పూడూరు లో పలు విద్యాసంస్థలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారం సందర్భంగా మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ నాలుగు జిల్లాల పరిధిలో ఉన్నటువంటి పట్టభద్రులందరూ పెద్దఎత్తున తమ ఓట్లు నామోదు చేసుకున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు వచ్చే నాయకుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఎందుకంటే ఈరోజు కొందరు కేవలం తమ వ్యాపారాల కోసం మాత్రమే రాజకీయలకు వస్తున్నారు కానీ నేను మాత్రం విద్యార్థి దశనుండి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నాను కౌన్సిలర్గా, కార్పోరేటర్ గా, మేయర్ ఎప్పుడూ అవకాశం వచ్చిన ప్రజలకు దగ్గర ఉండి వారికి కావల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పని చేశానని వారు అన్నారు. కరీంనగర్ ప్రజల కోసం రూపాయి పథకాలు రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఇప్పుడు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులకు కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకువస్తాను అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకురాలు స్రవంతి, పుర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## విలక్షణ వ్యక్తిత్వం సీఎం రెవంత్‌రెడ్డి సొంతం



**కరీంనగర్, నవంబర్ 8(నినాదం న్యూస్ ):**
ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ పై పోరాటం చేసి మెడలు వంచిన మొనగాడు రేవంత్ రెడ్డి అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అల్గునూర్ చౌరస్తాలో మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిర్బంధ పాలన కొనసాగించారని, అలాంటి దుష్ట పాలనకు చరమ గీతం పాడించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను తనకున్న శక్తి సామర్థ్యాలతో ఎదుర్కొన్నారని, కేసుల ఏ మాత్రం బెదరకుండా ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యారని డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డిది కీలక పాత్ర

- మూసి ప్రక్షాళనతో కాంగ్రెస్ వైభవం ఇనుమడిస్తుంది
- సీఎం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల,నవంబర్ 08 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రస్తుతముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని మాజీ మంత్రి ,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి జీవన్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అంచెలంచెలుగా ఎదిగిన రేవంత్ రెడ్డి ప్రజా జీవితం యువతకు ఆదర్శమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పన కోసం నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల జీవన విధానం, కుల గణన చేపట్టి దేశానికి తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కుల కోసం కుల గణన చేపట్టామని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మూసి నది ప్రక్షాళన ఆవశ్యకతను తెలిపేందుకు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేపట్టారని జీవన్ రెడ్డి స్పష్టంచేశారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు సీఎం మూసి ప్రక్షాళన చేపట్టారని, మూసి ప్రాజెక్టు ప్రక్షాళన తో మురికి నీరు శుద్ధిచేసి నల్గొండకు సాగునీరు అందిస్తామన్నారు. ఏ పార్టీ కూడా మూసి ప్రాజెక్ట్ ప్రక్షాళన ను వ్యతిరేకించడం లేదని నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని అంటున్నారని చెబుతు మూసి నిర్వాసితులకు ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుని వారికి ఉపాధి కల్పించడంతో పాటు పునరావాసం కల్పిస్తామన్నారు. మూసి ప్రక్షాళన తో కాంగ్రెస్ పార్టీ వైభవం ఇనుమడిస్తుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు మూసి ప్రాజెక్ట్ పై ప్రజల్లో అపోహలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. నాలుగు దశాబ్దాలుగా తన వెన్నంటి ఉంటున్న నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్లు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జి ఆర్ దేశాయ్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్,హనుమల్ల జయశ్రీ, నాయకులు బండ శంకర్, రాంచంద్రారెడ్డి, మన్సూర్ అలీ, అబ్బిడి లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, భారీ, మహేష్, రఘువీర్ గౌడ్, బీరం రాజేశ్, యెన్నం మధుకర్ రెడ్డి,శ్రీనివాస్, రాజేందర్, పిప్పరి అనిత, చిట్ల లత తదితరులతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం న్యూస్) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులు కట్ చేసి కార్యకర్తలకు పట్టణ ప్రజలకు స్వీట్లు అరటి పనులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 11 నెలలు అవుతుందని గత పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు కొనసాగుతుందని వారు తెలిపారు. కష్టం విలువ తెలిసిన ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలకు లభించడం మన అదృష్టమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఆశీస్సులతో రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన ప్రజా పాలన అందిస్తున్నారని వారు ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్తులో రేవంత్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను వారు తెలిపారు. సీఎం అధికారంలోకి రాగానే ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరిచే విషయంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకాలను అమలు చేస్తూ ప్రజల పక్షాన ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు సుంకరి రమేష్ పట్టణ మహిళా శాఖ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య గూడెం సారంగపాణి మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పింగళి రాకేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా మాజీ కన్వీనర్ పర్లపల్లి నాగరాజు ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మానుపాటి సూర్య కౌన్సిలర్లు కుతాడి రాజయ్య నాయకులు పాతకాల అనిల్ దొగ్గల భాస్కర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాపిరెడ్డి మైస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

- పత్తి కృష్ణారెడ్డి నివాసంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం న్యూస్) :**
జనం మెచ్చిన నేత జనం గుండెల్లో కొలువైన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం జన్మదినం సందర్భంగా తన నివాసంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 55 సంవత్సరాల వయసులో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజాపాలన అందిస్తున్న నిజమైన నాయకుడు రేవంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఒక జడ్పిటిసి స్థాయి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి తన వంతు కృషిచేసి పార్టీని ఏకతాటిపై నడిపిస్తూ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని పేదల సంక్షేమం కోసమే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ జనం మెచ్చిన నేతగా రేవంత్ రెడ్డి తన పాలను కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా



ప్రజలు మెచ్చే నాయకుడిగా ఉంటూ ప్రభుత్వాన్ని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ నాయకులు పర్లపల్లి నాగరాజు గడ్డం దీక్షిత్ గౌడ్ పాతకాల అనిల్ మానుపాటి సూర్య దొగ్గల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# నియంత పాలన అంతమొందించి ప్రజాపాలన తెచ్చిన ప్రజా బాంధవుడు

- ప్రజాభిమానం పొందిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్, నవంబర్ 8(నినాదం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోపిడీకి గురిచేసి ప్రజలను ఇబ్బందుల పాలు చేసిందని బిఆర్ఎస్ రాక్షస పాలనను అంతమొందించి, ప్రజా పాలనను తీసుకొచ్చిన ప్రజా బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సీఎం జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తెలంగాణ చౌక్ లో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కోసి పంచి పెట్టారు. నగరంలోని సుప్రసిద్ధ కరీముల్లా షా సాహెబ్ ఖాద్రి రహమతుల్లా అలైహి దర్గాలో ప్రార్థన నిర్వహించారు. నగర కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అభినందనీయమన్నారు. బిఆర్ఎస్ అవినీతి పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసిన ఘనత, నాటి రాష్ట్ర కాంగ్రెస్ రథసారథిగా రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ కార్యకర్తలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ అసెంబ్లీ




నియోజకవర్గంలో ప్రజలకు అధికారులకు సమన్వయకర్తలుగా సేవలందించాలన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో 60 మందికి పైగా నగర కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలు నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. సీఎం జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సేవా కార్యక్రమాలను మొక్కవోని దీక్షతో కర్తవ్య బాధ్యతతో ముందుండి పాల్గొన్నటువంటి నగర కాంగ్రెస్ కమిటీ నాయకులకు, కార్యకర్తలకు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,ఆకారపు భాస్కర్ రెడ్డి,చర్ల పద్మ,చాడగొండ బుచ్చిరెడ్డి,అర్ష మల్లేశం,కాషెట్టి శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్,దండి రవీందర్,కల్వల రామచంద్రం,జిడి రమేష్,దన్న సింగ్,కీర్తి కుమార్, షబానా మహమ్మద్,ముల్కల కవిత,ఊరడి లత, జ్యోతిరెడ్డి,హసీనా, మాసుం ఖాన్తది తరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో ట్రాలీ ద్విచక్ర వాహనం డీ
- ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**జమ్మికుంట, నవంబర్ 8 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన చెంచు రమేష్,అతని స్నేహితుడి తో కలిసి అవసరం నిమిత్తం జమ్మికుంట వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో జమ్మికుంట మండలం నాగంపేట గ్రామం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్



చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనన్ని ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన చెంచు రమేష్ అనే యువకుడు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. అతని స్నేహితుడైన చంద్రమౌళి తీవ్ర గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్ లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబ సభ్యులు సాయంత్రం ఏడు గంటల వరకు కూడా ఫిర్యాదు చేయలేదని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని సిఐ వరగంటి రవి తెలిపారు.

## తప్పుడు కథనాలు రాస్తే
## చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
### -సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ సిద్దు

**జమ్మికుంట, నవంబర్ 8 (నినాదం న్యూస్):**



మండలంలోని వావిలాల గ్రామం లో గురువారం జరిగిన దొంగ తనం సంఘటనకు సంబందించి సేయింట్ మేరీ స్కూల్ కు ఎలాంటి సంబంధం లేదని 2021 వ సంవత్సరంలో పాఠశాల భవన నిర్మాణం కోసం బీహార్ లేబర్ ను తీసుకు వచ్చామని పని ముగిసిన తర్వాత వారికి పేమెంట్ చేసి పంపించి వేసామని వారు ఇక్కడ పని చేస్తున్న క్రమంలో కొందరి పరిచయాలు చేసుకుని స్వయంగా వారే పని మాట్లాడుకొని వావిలాల గ్రామంలో పని చేశారని చేసే క్రమంలో ఎవరో ఒకరు ఏదో దొంగతనం చేశారని వారిని పట్టుకొని దేహశుద్ధి చేయడం జరిగింది. ఈ సంఘటనతో సెయింట్ మేరీ స్కూలుకు ఏమైనా సంబంధం ఉందా గతంలో మా దగ్గర పని చేసినంత మాత్రాన మాతో వారికి సంబంధాలు ఉన్నాయని, వారు మా దగ్గరే నివాసం ఉంటున్నారని కొంతమంది విలేకరులు తప్పుడు కథనాలు రాస్తూ మా యొక్క పరువుకు నష్టం కలిగిస్తున్నారు. ఏదైనా సమస్య ఉంటే మమ్మల్ని సంప్రదించి నిజా నిజాలు తెలుసుకొని వ్రాసినట్లయితే దానికి విలువ ఉంటుంది, అలాకాకుండా మా పరువుకు భంగం కలిగించే రకంగా మా స్కూల్ పేరు పెట్టి వార్తలు రాసి వాట్సాప్ లో పెట్టడం అనేది చాలా ఇబ్బంది కరమైనటువంటి విషయం, భవిష్యత్తులో ఇటువంటి కథనాలు పునరావృతం అయితే పరువు నష్టం దావా వేసి చట్టపరమైన చర్యలకు సిద్ధపడడానికైనా వెనుకాడమని వావిలాల సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ సిద్దు తెలిపాడు.

## జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు
## ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థిని

**కరీంనగర్, నవంబర్ 8(నినాదం న్యూస్ ):**



కబడ్డీ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని మరియు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తూ క్రీడా రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అదేవిధంగా పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడే క్రీడా పోటీలకు ఎంపిక చేస్తూ ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఈ నెల 3 నుంచి 5 వ తేదీ వరకు నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. వందన, పదవ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో పతకం సాధించడమే కాకుండా త్వరలో మధ్యప్రదేశ్ లో నిర్వహించేటువంటి ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గోనడానికి అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోని శుభాభినందనలు తెలియజేశారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో
## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 8 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, సకల జనులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముస్లింల ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిర్ షరీఫ్ దర్గా లో శుక్రవారం రోజున హుజురాబాద్ నియొజక వర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీ తరపున దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై,హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ అలై సమాధులకు చాదర్లు సమర్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు

# మీ కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచే... ఆకులు



కిడ్నీలు మన శరీరంలో ముఖ్యమైన అవయవం. ఇవి శరీరం నుంచి మూత్రం, విషాన్ని తొలగించడానికి సహాయపడ తాయి. మూత్రపిం డాలు రక్తం నుంచి అదనపు నీటిని, వ్యర్థాలను తొలగించి.. మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్రపిం డాలు నత్రజని, పొటాషియం, సోడియం, ఫాస్ఫేట్ వంటి పదార్థాలను యూరిన్ ద్వారా బయటకు పంపిస్తుంది. మూత్రపిం డాలు ద్రవ సమతు ల్యతను నియంత్రి స్తాయి, రక్తపోటును నియం త్రించ డానికి సహాయ పడే హార్మోన్‌లను ఉత్పత్తి చేస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని కిడ్నీలు ప్రేరేపిస్తాయి. కిడ్నీలు ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపించే ఎరిథ్రోపోయిటిన్ అనే హార్మోన్‌ను కూడా ఉత్పత్తి చేస్తాయి. కిడ్నీల పనితీరు మంద గిస్తే.. వాటిలో విషపదా ర్థాలు పెరుకు పోతాయి. దీని కారణంగా, కిడ్నీల్లో రాళ్లు, కిడ్నీ ఇన్ఫెక్షన్, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులను కలిగిం చవచ్చు. మీ కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేసే ఆకుల గురించి డాక్టర్ కపిల్ త్యాగి ఈ స్టోరీలో వివరించారు.









పునర్నవ.. పునర్నవ ఆకులకు శరీరం నుంచి మూత్రం, విషాన్ని తొలగించే సామర్థ్యం ఉంది. ఇది మూత్రపిండాల నుంచి టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పునర్నవ మూత్ర నాళాల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ఈ ఆకుకూర కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచి, మెరుగ్గా పనిచేయటానికి కావాల్సిన పోషణనిస్తుంది. ఇందు కోసం పునర్నవ ఆకులను శుభ్రం చేసి ఎండలో ఆరబె ట్టాలి. ఈ ఆకులను నీటిలో మరిగించి, అవి చల్లారిన తర్వాత ఫిల్టర్ చేసి తాగండి. ఈ కషాయాన్ని రోజూ రెండు సార్లు తాగితే.. కిడ్నీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. మీ ఆహారంలోనూ పునర్నవను చేర్చుకోవచ్చు.?

**ఆకాకరకాయతో.. జలుబు, దగ్గుకు చెక్ పెట్టేయండి..!**

కొత్తిమీర... కొత్తిమీరు మీ మూత్రనాళాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనిలో కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచే యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. కిడ్నీల్లో రాళ్లను నివారిం చడానికి, ఆ సమస్యను దూరం చేయడానికి కొత్తిమీరు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని కోసం చిన్న కట్ట కొత్తిమీరను ముక్కలుగా కట్ చేసుకోవాలి. దీన్ని ఒక గ్లాస్ నీటిలో మరిగించి, అందులో తరిగిన ఆకులను వేయాలి. దీన్ని మీడియం మంట సుమారు 5-10 నిమిషాల పాటు మరిగించాలి. ఇది చల్లారిన తర్వాత వడకట్టి తాగండి. ఇలా చేస్తే మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.? పారిజాత ఆకులు.. పారిజాత ఆకులలో యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. ఇవి కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ కిడ్నీ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి మూడు పారిజాత ఆకులను గ్లాసు నీటిలో మరిగించి తాగండి. రోజూ ఒక గ్లాస్ తాగితే మంచిది.

తులసి ఆకులు.. తులసి ఆకుల్లో యాంటీవైరల్ గుణాలు ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీని కోసం, కొన్ని ఆకులను శుభ్రం చేసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. ఒక కప్పు నీరు మరిగించి, అందులో తరిగిన ఆకులను జోడించండి. మీడియం మంట మీద 5-7 నిమిషాలు నెమ్మదిగా మరిగించాలి. ఇది చల్లారిన తర్వాత వడపోసి.. తాగండి. గోక్షుర ఆకులు.. గోక్షుర ఆకులు మూత్ర నాళాల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. మూత్రపిండాల నుంచి విషాన్ని, వ్యర్థపదార్థాలను సమర్థవంతంగా తొలగిస్తుంది. కొన్ని గోక్షుర ఆకులను శుభ్రం చేసి.. చిన్న ముక్కలగా కట్ చేసుకోండి. ఒక కప్పు నీటిలో ఈ ఆకులు వేసి, 5-7 నిమిషాలు నెమ్మదిగా మరిగించాలి. ఈ టీ చల్లారిన తర్వాత, ఫిల్టర్ చేసి తాగండి. ఇవేకాకుండా.. మీ లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ, పోషకాహారం, తగినన్ని నీళ్లు తాగితే.. మీ కిడ్నీ ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## అవని

### డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మొదటి జన్మదిన వేడుకలకు తార్నాక డిప్యూటీ మేయర్ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. టి టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని బర్త్డే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో పేర్కొన్నట్టే ఆరు పతకాల అమలు తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. దాంతోపాటే మూసి నది ప్రక్షాళనతో నగర ప్రజలతోపాటు రైతులకు కూడా మేలు జరుగుతుందని... మూసి పరిరక్షణ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆమె అన్నారు. ఎల్లకాలం ప్రజలతో ఉంటూ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లాల్,ప్రవీణ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామల రమని, నరసింహా, ఖుదుస్, జల్ల బాబు మరియు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్

### ఎల్ఐసీ లాభంలో క్షీణత..




**ఢిల్లీ:** ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిన రూ.7621 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.7,925 కోట్లతో పోలిస్తే లాభం 4 శాతం మేర క్షీణించింది. తొలి ప్రీమియం వసూళ్లు పెరిగినా.. ఇతర ఆదాయం తగ్గడంతో లాభం తగ్గుముఖం పట్టింది. సమీక్షా త్రైమాసికంలో ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ మొత్తం రూ.1.07 లక్షల కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం రూ.2.01 లక్షల కోట్ల నుంచి రూ.2.29 లక్షల కోట్లకు పెరిగింది. మొత్తం ఖర్చులు రూ.1.94 లక్షల కోట్ల నుంచి రూ.2.22 లక్షల కోట్లకు చేరాయి. ఇతర ఆదాయాలు గతేడాది రూ.248 కోట్లుగా ఉండగా.. సమీక్షా త్రైమాసికంలో రూ.145 కోట్లకు తగ్గినట్లు ఎల్ఐసీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. రెండో త్రైమాసికంలో తొలి ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం 12 శాతం మేర పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.9,988 కోట్లుగా ఉన్న తొలి ప్రీమియం వసూళ్లు రూ.11,201 కోట్లకు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో వ్యక్తిగత విభాగంలో 91.70 లక్షల కొత్త పాలసీలను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. జీవిత బీమా విషయంలో 61.07 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో ఉంది. గతేడాది తొలి అర్ధ భాగంలో ఈ వాటా 58.50 శాతంగా ఉంది. ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు ఎన్ఎస్ఈలో 1.5 శాతం క్షీణించి రూ.915.55 వద్ద ముగిసింది.

### ఎస్‌బీఐ సిబ్బంది అప్రమత్తతతో
## 13 లక్షల రూపాయల సైబర్ మోసం తప్పిన ఘటన

**హైదరాబాద్:** సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. సైబర్ నేరాల నుండి తమని తాము రక్షించుకోవడానికి, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వివరాలను జాగ్రత్తగా కాపాడుకోవడానికి, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి తమ వినియోగదారు లకు అవగాహన కల్పిస్తోంది.(ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ ఏ.సి. గార్డ్స్ శాఖలో పనిచేస్తున్న సుర్య స్వాతి ద్వాదశి అనే బ్యాంకు సిబ్బంది ఓ ఖాతాదారుడి యొక్క 13 లక్షల రూపాయలను సైబర్ మోసం నుండి కాపాడారు. గత నాలుగు రోజులుగా డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు గురవుతున్న ఆ వినియోగదారుడు నిన్న మరో బ్యాంకుకు తన డబ్బును బదిలీ చేయడానికి ఏసీ గార్డ్స్ బ్యాంకు శాఖకు వచ్చారు. అతను ఒత్తిడికి గురై వాట్సాప్‌లో ఎవరితోనో నిరంతరం మాట్లాడుతుం డటం గమనించిన బ్యాంకు సిబ్బంది, ఆయన సైబర్ దాడికి గురవుతున్నారని గ్రహించి బ్రాంచ్ మేనేజర్ కమలాకర్ దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకు సిబ్బంది పదే పదే అభ్యర్థించినప్పటికీ, అతను వినకుండా డబ్బు బదిలీ చేయాలని పట్టుబట్టారు. కానీ బ్యాంకు సిబ్బంది చాకచక్యంగా నిన్న, ఈరోజు డబ్బు బదిలీని ఆలస్యం చేశారు. ఈరోజు మళ్లీ డబ్బు బదిలీ అతను బ్యాంకుకు వచ్చారు. బ్రాంచ్ మేనేజర్ కమలాకర్ అతను సైబర్ నేరానికి బలైపోతున్నారని, మోసగాళ్ల బెదిరింపులకు లొంగవద్దని ఒప్పించారు. ఆపై బ్రాంచ్ మేనేజర్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించడంతో చివరికి అతని ఖాతా నుండి డబ్బు బదిలీని నిలిపివేయగలిగారు. చివరకు తాను సైబర్ దాడికి గురైనట్లు గ్రహించిన సదరు వినియోగదారుడు, ఎస్‌బీఐ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు / కార్యకలాపాలను ఎదుర్కొంటున్న వినియోగదారులు 1930 నంబర్‌కు ఫోన్ చేసి సైబర్ భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు, సైబర్ నేరాలు లేదా మోసాల సంఘటనలను వెంటనే నివేదించాలని బ్యాంక్ తెలియజేసింది. www.cybercrime.gov.in అనే అధికారిక ప్రభుత్వ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చునని బ్యాంకు వివరించింది.

### టాటా మోటార్స్ లాభం రూ.3,450 కోట్లు..




ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,450 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,832 కోట్ల నికర లాభంతో పోలిస్తే 9.9 శాతం క్షీణత నమోదైంది. సమీక్షా త్రైమాసికంలో టాటా మోటార్స్ ఆదాయం రూ.1,00,534 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆదాయం రూ.1,04,444 కోట్లుగా నమోదైంది. మొత్తం ఖర్చులు రూ.97,330 కోట్లుగా ఉందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఫలితాల నేపథ్యంలో మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేర్ ఎన్ఎస్ఈలో 1.98 శాతం క్షీణించి రూ.803 వద్ద స్థిరపడింది.

**నష్టాల్ని తగ్గించుకున్న ఓలా..** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల్లో ఏకీకృత ప్రాతిపదికన నికర నష్టాన్ని రూ.524 కోట్ల నుంచి రూ.495 కోట్లకు తగ్గించుకుంది. ఆదాయం 39 శాతం పెరిగి రూ.873 కోట్ల నుంచి రూ.1,214 కోట్లకు పెరిగినట్లు ఓలా ఎలక్ట్రిక్ శుక్రవారం ప్రకటించింది. ముడి సరుకు ధరలు తగ్గడం, విక్రయాలు పెరగడంతో నష్టాలు తగ్గినట్లు పేర్కొంది. అక్టోబర్‌లో 50 వేల వాహనాలు విక్రయించి 30శాతం మార్కెట్ వాటాతో ఈ విభాగంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఫలితాల నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ షేర్ ఎన్ఎస్ఈలో 2.47శాతం క్షీణించి రూ.72.72 వద్ద ముగిసింది.

## డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్.. తొలి మారుతీ కారు ఇదే..!

ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైర్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5 స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబందించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మారుతీ సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ.. డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం గమనార్హం. స్వచ్ఛందంగా మారుతీ ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకు గాను 31.24 పాయిం ట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకు గాను 39 పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి.

**పెట్టుబడిగా వెండి ఎంత లాభం?** ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగా అనేక మార్పులతో కొత్త తరం డిజైర్‌ను మారుతీ సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబర్ 11న ధర, ఇతర వివరాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతీ సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.



# జిల్లాలో కొత్తగా పీఏసీఎస్‌ల ఏర్పాటు

**-అధికారులతో కలెక్టర్ శ్రీహర్ష సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి , నవంబర్ 08( నినాదం న్యూస్):** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. జిల్లాలో 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుండగా, అదనంగా మరో 5 నుంచి 7 సంఘాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పీఏసీఎస్ ల ద్వారా రైతులకు దీర్ఘ, స్వల్పకాలిక రుణాలతో పాటు ఎరువులు,విత్తనాలు అమ్మకం, వరి ధాన్య సేకరణ బంగారు రుణాలు, ఇతర సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు, చిన్న కల్వల ప్యాక్స్ పరిధిలోని జన ఔషధ కేంద్రాలను నిర్వహించేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎఫ్.సి.ఎస్ అనుకూలంగా ఉన్నచోట డైరీ కార్పొరేటర్ సొసైటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీటికి ఎలాంటి ఆర్థిక సహకారమైనా నాబార్డు ద్వారా అందించాలని కలెక్టర్ నాబార్డ్ డి.డి.ఎం ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గోదాములు , కోల్డ్ స్టోరేజీ, రైస్ మిల్లుల ఏర్పాటుకు ముందుకు వస్తే అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సహకార, మత్స్య, నాబార్డ్, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

**నాణ్యమైన విద్యను అందించాలి...**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించిన తేనీటి విందులో కలెక్టర్ ప్రభుత్వ టీచర్లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగిసే నాటికి 80 శాతం మంది విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు సాధించేలా టీచర్లు బోధన సాగించాలన్నారు. అంకితభావంతో పనిచేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఈవో మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**8 ఇంక్లైన్ కాలనీ, నవంబర్ 08( నినాదం న్యూస్) :** తెలంగాణ చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దోపిడికి గురైందన్నారు. సింగరేణి సంస్థను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటీఎంల వాడుకొని ఆర్థికంగా దివాలాకు ప్రయత్నం చేసిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత సింగరేణి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. డిపెండెంట్ అభ్యర్థుల వయసును 35 ఏళ్ల నుండి 40 ఏళ్లకు పెంచారన్నారు. కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమాను ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు రెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్, గుండేటి రాజేష్, లక్ష్మణ రావు, యాదగిరి తిరుపతి. మార్క రాజు, దేవనపల్లి చక్రపాణి,అనుమ రాములు, సారయ్య నాయక్. అప్సర్. మెరుగు రాజేశం. ఆకుల రాజిరెడ్డి, అవినాష్, పరకాల ప్రశాంత్, మహేష్, బండారి సునీత, ఇరికి రాజేశ్వరి దశరథం,మార్కండేయ, ఓదెలు,. రాకేష్,అజయ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి,నవంబర్ 08(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రం,నియోజక వర్గంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మ దిన వేడుకలు హట్ట హాసంగా జరిగాయి.జిల్లా కేంద్రం లో కమాన్ కూడలి,శివాలయం వీధి, మరియు ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఆయా మండలాల లో బట్టలు,రగ్గులు పంపిణీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేశారు.అలాగే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశిక్రిష్ణ ఎమ్మెల్యేకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పిల్లలకి చేర్లు, ఆట వస్తువులు పంపిణీ



**గోదావరిఖని నవంబర్ 08 (నినాదం న్యూస్):** శుక్రవారం రామగుండం కార్పొరేషన్ 48 వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్భంగా అంగన్వాడి సెంటర్లో పిల్లల మధ్య జరుపుకోవడం జరిగింది. కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే ఈ జన్మ దిన వేడుకలు పిల్లల మధ్య జరుపుకొని వారికీ 50 మినీ చేర్లు, ఆడుకోవడానికి ఆట వస్తువులు బాల్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మరియు డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, కార్పొరేటర్ శంకర్ నాయక్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ క్యాస శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బిందె నాగభూషణం గౌడ్, అంగన్వాడి టీచర్లు శారద, కోమల, అనిత, శశిరేఖ, లలిత, నాయకులు సాయికుమార్, యాదగిరి, వెంకటేష్, తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందండి

- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- దళారులను నమ్మి మోసపోవద్దు
- సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తాం ఎమ్మెల్యే విజయరమణ



పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 8 నినాదం : పెద్దపల్లి మండల పరిధిలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్,కొత్తపల్లి,మూలసాల, బొజన్నపేట,హనుమంతునిపేట, మారేడుగొండ,గుర్రాంపల్లి,ముత్తారం గ్రామాల్లో సింగిల్ విండో,ఐకెపి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆయన తెలిపారు.సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు.రైతుకు అండగా ఉంటానని,ఏ చిన్న సమస్య తలెత్తినా నాకు ఫోన్ చెస్తే స్పందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో పెద్దపల్లి మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప,సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, కడయర్ల శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి, సత్యం, సంతోష్,రమేష్, మల్లేష్, కుమార్,తిరుపతి రావు, సుధాకర్ రెడ్డి, మోహన్,సతీష్, సుకూర్,శ్రీకాంత్, రమేష్,విండో సిఈఓలు మదన్ మోహన్,సురేష్, డైరెక్టర్లు,మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మీ అభిమానంతో మరింత బాధ్యత పెరిగింది

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- పుట్టినరోజు సందర్భంగా 120 మంది కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం
- అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**సుల్తానాబాద్, నవంబర్ 08 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ కార్యకర్తల అభిమానంతో మరింత బాధ్య త పెంచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణా రావు సంతోషం వ్యక్తం చేశారు. శుక్ర వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబే ద్కర్ చౌరస్తా,ఐబిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు చిలుక సతీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరా న్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ఎ మ్మెల్యే అభిమానులు ఎమ్మెల్యేచే కేక్ కట్ చేయిం చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం 120 మం ది కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే సంతోషంతో మాట్లాడుతూ, తన పుట్టినరోజు సందర్భంగా తన పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు చూపిన అభిమానానికి ధన్యవాదా లు తెలిపారు.ఈ అభిమానం తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.నియోజకవర్గ అభి వృద్ధియే ధ్యేయంగా పనిచేస్తూ,కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలు పంచు కుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షు డు చిలుక సతీష్,వేగోలం అబ్బయ్య గౌడ్,బిరుదు కృష్ణ, సాయిరి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సీనియర్ నాయకులు దామోదర్ రావు, ఎం. రవీందర్ పాల్గొన్నారు.

## అంతర్గాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గోదావరిఖని నవంబర్ 08 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు, అంతర్గాం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాజకీయాల్లో మడమ తిప్పని నేతగా ప్రశ్నించే తత్వంతో ప్రజల పక్షాన పోరాడుతూ జడ్పిటిసి స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షునిగా, ఈనాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం తపిస్తున్న అపర భగీరథుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి పూదరసత్య గౌడ్, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్, ప్రచార కార్యదర్శి జూల లింగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మెహరాజ్ కొదురుపాక పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని అంజయ్య గౌడ్, ఆవుల గోపాల్ యాదవ్, పానగంటి సత్యం, మైనార్టీ సెల్ నాయకులు ఎండి గౌస్ బాబా, గుంట లక్ష్మణ్, దస్తగిరి,కొత్తూరి ప్రవీణ్, గంటసాల నాగరాజ్, కమలాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లు



**గోదావరిఖని నవంబర్ 08 (నినాదం న్యూస్):** అన్నదాన ప్రభువు అయ్యప్పస్వామి వారు పేదవారికి అకలి అలమటిస్తున్నవారికి అన్నం పేడితే వారికి సేవ చేస్తే ఆ భగవంతుడికి చేసినట్లేనని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక వ్యవసాపకులు కౌటం బాబు ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్త పోచమ్మ గుడి వద్ద ఎర్పాటు చేసిన మహ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సేవ చేయడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు. గత 18 సంవత్సరాలగా ధర్మశాస్త్ర శాస్త అన్నదాన వేదిక నిర్వహిస్తున్న కౌటం బాబు అభినందనీయులన్నారు. రామగుండం నియోజకవర్గం లో విజయమ్మ పౌండేషన్ ద్వారా పెదలకు గత 5 కాలంలో తమ వంతుగా సేవ కార్యక్రమాలు నిర్వహించని చెప్పారు. ఈ రోజు అన్నవితరణ చేసిన సాగరిక తిరుపతి రాణి దంపతులను కోరుకంటి చందర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో శ్రీధర్మశాస్త నిత్యాన్నాదాన వేదిక బాధ్యులు కౌటం బాబు చల్లా రవీందర్ రెడ్డి సురేష్ రాకేశ్ రఘుసింగ్ కార్పోరేటర్లు పెంట రాజేష్ బాదె అంజలి గాధం విజయ నాయకులు జె.వి రాజు పర్లపల్లి రవి అచ్చే వేణు నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ బొబ్బలి సతీశ్ వెంకన్న కిరన్ జీ సతీష్ మేకల అబ్బాస్ ఇరుగురాల్ల శ్రావన్ గుంపుల లక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు

- శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మమత
- 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు చెప్పిన విద్యార్థులు




**సుల్తానాబాద్, నవంబర్ 08 (నినాదం న్యూస్):** 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలం గా చెప్పి శ్రీ చైతన్య విద్యార్థులు ప్రపంచ రికార్డు సృష్టించారని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ మమ త తెలియజేశారు.ఈ మేరకు శ్రీ చైతన్య విద్యాసం స్థలవిద్యార్థులు మరోమైలురాయినిఅధిగమించర ని అన్నారు.బుధవారంసూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రి కార్డ్ ఈవెంట్లో మూడు గంటల్లో 600 మ్యాథ్స్ ఫా ర్ములాలు ఏకకాలంలో చెప్పి, ప్రపంచ రికార్డు సృ ష్టించారు.ఈ కార్యక్రమంలో 20 రాష్ట్రాల నుండి 10 వేల మంది శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొనగా అందరూ 3 నుంచి 10 సంవత్సరాల వయసున్న వారు కావడం విశేషం అని అన్నారు.అలాగే ప్రతి భ కనబరిచిన చిన్నారులకు యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు అభినందనలు తె లియచేసి ప్రశంసా పత్రాలు అందజేశారని శ్రీ చైత న్య పాఠశాల ప్రిన్సిపాల్ మమత పేర్కొన్నారు. ఇ లాంటి విజయాలను శ్రీ చైతన్య విద్యాసంస్థలు సా ధిస్తాయనిదానికివిద్యార్థులు,తల్లిదండ్రుల ప్రోత్సా హంఎంతో అవసరమనిచెప్పారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఏజీఎం రాజు కోఆర్డినేటర్ ప్రవీణ్ డీన్ కుమార్,కోఆర్డినేటర్ భార్గవి,లాస్య,పాఠశాల ఇంచార్జ్ శ్రీలక్ష్మి, మానస, ఏవో రంజిత్,ఉపాధ్యా యుని,ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినం దనలు తెలియజేశారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**బెల్లంపల్లి నవంబర్ 8 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ల ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సిఎం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తు ఆయన ఆరోగ్యంగా, దీర్ఘాయు ష్షుతో ఉండాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో ఆయన పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసేందుకు ప్రతి ఒక్కరి దీవెనలు కావాలని కోరారు.ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అభిమానులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మెప్మా సిబ్బంది,ఆశాలు,అంగన్వాడీ టీచర్ లు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి నవంబర్ 8 (నినాదం న్యూస్):** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడం కోసమే కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని పెద్దపెల్లి ఎంపి గడ్డం వశీకృష్ణ,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే పేషెంట్ ల సౌకర్యార్థం అధికారులు ఆర్ టి సి బస్ స్టాప్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం బెల్లంపల్లి100పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆర్టిసి బస్‌ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు మంచిర్యాల నుండి ఆసిఫాబాద్,ఆసిఫాబాద్ నుండి మంచిర్యాలకు వెళ్లే బస్సుల ద్వారా ఎవరైనా పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేవారి కోసం స్థానిక నాయకులు,నియోజకవర్గ ప్రజల అభ్యర్థన మేరకు ఆర్ టి సి అధికారులతో మాట్లాడి స్టాప్ లు ఏర్పా టు చేసినట్లు ఎంపి,ఎమ్మెల్యే లు తెలిపారు.భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ప్రతిరోజు ఆర్టిసి బస్సులు పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియా పెట్రోల్ బంకు వద్ద,అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆలయానికి వెళ్లే రహదారి ముఖ ద్వారం వద్ద ఆగుతాయని వారు తెలిపారు.నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయడానికి సహకరించిన,జిల్లా కలెక్టర్,ఆర్ టి సి బ్రాంచ్ మేనేజర్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్,నాయకులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ కు మాజీ ఎమ్మెల్యే మల్లేష్ పేరు పెట్టాలి

**బెల్లంపల్లి నవంబర్ 8 (నినాదం న్యూస్):** నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే గుండ మల్లేష్ పేరు నామకరణం చేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మున్సిపల్ సమావేశాన్ని సమీక్షించి ఇంతకుముందు తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని,కాక వెంకట స్వామి పేరు నామకరణం కాకుండా అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ పేరు నామ కరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.కూరగాయల మార్కెట్ కు అమరజీవి గుండా మల్లేష్ కు ఎంతో అవినా భావ సంబం ధం ఉందని,కూరగాయల వ్యాపారస్తులు 1999లో నిరాశ్ర యులు అయినప్పుడు వారు ఆయన తన స్వంత నిధులతో వారికి జీవనాధారం కల్పించారని తెలిపారు. అందుకు గౌరవ సూచికంగా కూరగాయల మార్కెట్ కు ఆయన పేరు నామకరణ చేయాలని ఎమ్మెల్యేని కోరారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల, నవంబర్08 (నినాదం న్యూస్):** జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలములోని తాటి పెల్లి, మరియు జగిత్యాల పట్టణంలో విద్యానగర్ జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆర్డీవో మధు సుధన్, జగిత్యాల రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్, నరేష్ , జగిత్యాల మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, తహసిల్దార్, శ్రీనివాస్ ,ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే

# ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రూ. 22 కోట్ల 10 లక్షలతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శంకుస్థాపన**



**ఖమ్మం, నవంబర్08(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు సుమారు 22 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముందుగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నాగిలిగొండ నుండి కొండవనమాల వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగిలిగొండ నుండి గొల్లెన పాడు వరకు 7 కోట్ల 10 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేసారు. అలాగే జగన్నాధపురం లో వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రేపల్లేవాడ వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్అండ్‌బి రోడ్డు నుండి జగన్నాధపురం వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, పందిళ్లపల్లిలో పందిళ్లపల్లి నుండి మత్కే పల్లి వరకు 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, చాలా రోజుల తర్వాత పేద విద్యార్థుల గురించి ఆలోచించి కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు.

**చిన్నారి లాత్రికకు అన్నప్రాసన చేసిన డిప్యూటీ సీఎం భట్టి...**

చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో కామేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్– పద్మ దంపతుల కుమార్తె లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉపేందర్– పద్మ దంపతులు కలిసి తన కుమార్తెకు అన్నప్రాసన చేయాలని అభ్యర్థించగా వారి కోరికను మన్నించి చిన్నారి లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అన్నప్రాసన పొందిన చిన్నారి లాత్విక అదృష్టవంతురాలని ఆలయ పండితులు పేర్కొనగా, తమ జీవితంలో ఈ రోజు మర్చిపోలేనిదని ఆ చిన్నారి తల్లిదండ్రులు వాపోయారు. దీనికి ముందు స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికి స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ.ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్ డబ్ల్యూ.ఎస్. అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పొంచి ఉన్న ప్రమాదం



రామగుండం అంగడి బజారు పక్కన గ్రంథాలయం ముందు ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా మారింది. రహదారి పైకి విస్తరించిన కొమ్మలు ఎప్పుడు విరిగి పడతాయో తెలియని పరిస్థితి నెలకొన్నది. అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ దారిలో రాకపోకలు సాగించే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– పూసాల రవికుమార్, గోదావరిఖని, నినాదం న్యూస్:

## మోడు.... హరితమే తోడు



పెద్దపల్లి జిల్లా అడవి సోమనపల్లి సమీపంలో మోడు వారిన చెట్టుకు అల్లుకున్న తీగలు పచ్చదనాన్ని నింపాయి. మంథని – కాటారం రహ దారి పక్కన కనిపిస్తున్న ఈ దృశ్యం పకృతి ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తుంది.

కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్:

## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అల్వాల్, నవంబర్ 8 (నినాదం న్యూస్)** మన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మల్కాజిగిరి మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో కెక్ కట్ చేసి, మున్సిపల్ సిబ్బంది, పారిష్యుద్ధ కార్మికులకు సుమారు 300 మంది వరకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తరపు హనుమంతరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, ఎ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్మి కాంత్ రెడ్డి,కొ కన్వీనర్ సీ ఎల్ యదగిరి, కొండల్ రెడ్డి, నాగేశ్వర్ రావు,సురేందర్ రెడ్డి, ఉదయ్, సంతోష్ రెడ్డి, సూర్య కిరణ్, రాజసింహా రెడ్డి, బలవంత రెడ్డి, బబిత, కవిత , కృష్ణా గౌడ్, శేఖర్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, గారలు హాజరైరి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్08(నినాదం):** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ వేణు తో కలిసి కలెక్టర్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లింపులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌లను ఆదేశిం చారు. అవార్డు పాస్ చేసిన భూసేకరణ కేసులను సంబంధిత జాతీయ రహదారి అథారిటీకి అప్పగించాలన్నారు. అనంతరం సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్, ఆర్ సమస్యలపై రివ్యూ నిర్వహించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీవో సురేష్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, తహసీల్దార్లు పాల్గొన్నారు.


## ఇడ్లికడైతో ధనుష్ ఫస్ట్‌లుక్ రిలీజ్



ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతు న్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

## గ్లామర్ షోకి సై అంటున్న కీర్తీ సురేష్

సినిమా నినాదం



ఇటు గ్లామర్ చిత్రాలు... అటు లేడీ ఓరియంటెడ్ మూవీస్... అయినా ఆశించినంత భారీ హిట్టు లేదు. ఒకవేళ ఒకటీ అరా హిట్లున్నా... అవి కూడా హీరోల ఖాతాలోనే జమవుతున్నాయి. మరి మహానటిని మించే హిట్ కీర్తీ ఖాతాలో పడేదెప్పుడు? కీర్తీ సురేష్ పేరు చెప్పగానే అందరికీ చటుక్కున ఏం గుర్తుకొస్తుంది? మహానటి... ఆ తర్వాత.. మహానటి.. ఆ తర్వాత... మహానటి ఇటు గ్లామర్ చిత్రాలు... అటు లేడీ ఓరియంటెడ్ మూవీస్... అయినా ఆశించినంత భారీ హిట్టు లేదు. ఒకవేళ ఒకటీ అరా హిట్లున్నా... అవి కూడా హీరోల ఖాతాలోనే జమవుతున్నాయి. మరి మహానటిని మించే హిట్ కీర్తీ ఖాతాలో పడేదెప్పుడు? కీర్తీ సురేష్ పేరు చెప్పగానే అందరికీ చటుక్కున ఏం గుర్తుకొస్తుంది? మహానటి... ఆ తర్వాత.. మహానటి.. ఆ తర్వాత... మహానటి... యస్.. ఆ తర్వాత దాన్ని బీట్ చేసే ను ఇప్పటిదాకా చేయలేదు కీర్తీ సురేష్ అన్నదే క్రిటిక్స్ మాట. మహానటితో నటిగా ప్రూవ్ చేసుకున్న కీర్తి... జస్ట్ ఆ జోనర్‌కి మాత్రమే పరిమితం కాలేదు. తన హద్దులు దాటి గ్లామర్ ఓరియంటెడ్ మూవీస్ కూడా చేశారు. కమర్షియల్ లు అడపాదడపా హిట్ అయినా వాటి క్రెడిట్ మాత్రం అమ్మణికి చేరలేదు. అయినా హిట్టూ ఫ్లాపూ తన ఛాయిసెస్‌ని డిసైడ్ చేయలేవని అంటున్నారు కీర్తీ సురేష్. కథల ఎంపిక తీరులో ఏమాత్రం మార్పు లేదన్నట్టే ఉంది ఆమె ఫిల్మోగ్రఫీని గమనిస్తే. సౌత్‌లో పక్కా లేడీ ఓరియంటెడ్ మూవీస్‌కే సిగ్నల్ ఇస్తున్న ఈ బ్యూటీ నార్త్ లో కాస్త గ్లామర్ డోస్ పెంచి బేబీ జాన్ చేశారు. మరి అక్కడైనా బ్లాక్ బస్టర్ హిట్ పలకరిస్తుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ

## కియారా అద్వానీ హొయలు

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాం చరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబో తున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరి యాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్ ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనంది స్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు : అధికారికంగా ప్రకటించిన హొంబలే ఫిల్మ్స్

ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హొంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషయల్‌గా ప్రకటించింది.

## ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల



తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చిం ది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అను కోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమా చారం. ఫస్ట్ పార్టుకు అది రిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీ గానే ఉన్నాయి.

## ఎవరూ సపోర్టు చేయరు

### మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్



నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఎదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఎదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741